www.aksharadarbar.com
గురువారం 21, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :45 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 06

కెనాల్ కబ్జా!

150 మీటర్ల పొడవు పూడ్చివేత

- రూ.7కోట్ల విలువ గల సుమారు 3,500 గజాల స్థలం ఆక్రమణ
- డెవలపర్స్ తో ఓ ఇరిగేషన్ ఉన్నతాధికారి డీల్
- నగర శివారులోని ఎస్సారెస్పీ డీబీఎం-30 లో ఘటన

04

భూముల విలువ పెరిగిపోతుండటంతో రియల్టర్లు, డెవలపర్స్ రెచ్చిపోతున్నారు. తమ జాగాల పక్కన ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారు. చెరువులు, శిఖం భూములను కబ్జా చేస్తున్నారు. చివరకు రైతుల పంటలకు నీరందించే కాలువలను సైతం వదిలిపెట్టడం లేదు. కాలువలను పూడ్చి దర్జాగా తమ స్థలంలో కలిపేసుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు కొందరు అక్రమార్జన కోసం రియల్టర్లు, డెవలపర్లకు సహకరిస్తున్నారు. వెరసి ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు కనుమరుగవుతున్నాయి. వరంగల్ మహానగరంలో తాజాగా డెవలపర్స్ ఓ ఎస్సారెస్పీ కాల్వను పూడ్చేసి కెనాల్ భూమిని తమ స్థలంలో కలిపేసుకున్న ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. రైతుల పంటలకు నీరందించే కాలువను పూడ్చేసి దాదావు 3500 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారు. విల్లాస్ కట్టేందుకు రంగంలోకి దిగిన సదరు డెవలపర్స్ కు నీటిపారుదల శాఖలోని ఓ ఉన్నత అధికారి సహకరించేందుకు డీల్ కుదుర్చుకున్నాడు. క్లియరెన్స్ కోసం కిందిస్థాయి ఇంజినీర్లు ససేమిరా అనడంతో పెండింగ్ లో పడింది. ఈ స్థలం విలువ అక్షరాల రూ. కోట్ల పైమాటే. - అక్షర దర్బార్, నిఘా విభాగం



ప్రణీత్ ప్రైవేట్ సైన్యం..?

- ఎస్ఐబీ కనుసన్నల్లోనే ప్రణీత్ కార్యాచరణ
- 50 మంది అధికారులతో ప్రైవేట్ సైన్యం..
- అధికారులకు మూడు షిఫ్టుల్లో విధులు..
- పోలీసుల విచారణలో విస్తుపోయే విషయాలు..

2

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు
- ప్రణీత్ రావుకు హైకోర్టులో చుక్కెదురు.
- పోలీస్ కస్టడీని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత..

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విస్తు పోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రత్యేక వార్ రూమ్ లు ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ పాల్పడిన విషయంలో పోలీసులు అరెస్టు చేసి విచారణ చేస్తున్న విషయం తెలిసిందే.. అయితే, ఎస్ ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు కేసులో కీలక మలుపు చోటు చేసుకున్నది. కస్టడీలో భాగంగా ఐదో రోజు ప్రణీత్ ను పోలీసులు విచారించగా... పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ ఐబీకి ప్రైవేట్ సైన్యంలా ప్రణీత్ రావు పనిచేసినట్లు తెలుస్తోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ కనుసన్నలో ప్రణీత్ రావు నడిచినట్లు విచారణలో తేలింది. 50 మంది అధికారులతో ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకున్న ప్రణీతరావు.. మూడు షిఫ్టుల్లోనూ అధికారులను ఉపయోగించి టాపింగ్ కు పాల్పడినట్లు సమాచారం.. - అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

నేను సీఎంతో ఉంటే సీఎం అవుతానా..?

ఆశకు హద్దు ఉండాలె..

- నేను బీజేపీలో ఉన్నానని అనడం సరికాదు..
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు డబుల్ డిజిట్
- మీడియా చిట్ చాట్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

02

పకడ్బందీగా కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

2

- పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ప్రత్యేక చెక్ పోస్టులు
- ఉన్నత స్థాయి సమావేశంలో సీఎస్ శాంతి కుమారి

ప్రభుత్వ ఔషదాలు ప్రైవేట్‌లో అమ్మకాలు

రూ.80 వేల విలువ గల మందులు స్వాధీనం

ఇద్దరి అరెస్టు

4